

అమ్మా మనింటికి ఎవరో వచ్చారే" నాలుగేళ్ల బాబిగాడు లాగు పైకి ఎగబోసుకుంటూ వంటింట్లో కూరలు తరుగుతున్న జానకిమీద వచ్చిపడ్డాడు.

"ఏమిటిరా నీ తొకుడూ నువ్వూను. ఇంతకీ ఎవరు వచ్చారేం" జానకి చేతులు కొంగుతో తుడుచుకుంటూ హాల్లోకి వెళ్ళేసరికి రిక్షా దిగుతూన్న పెద్దత్తగారు నూరమ్మ, అవిడ కూతురు విశాలాక్షి. గోలగా మాట్లాడుతున్న ముగ్గురుపిల్లలూ, వెనక రిక్షాలో ఆవిడ కొడుకూ కోడలూ, ఇద్దరు పిల్లలూ కనిపించారు.

ఒక్కసారి గతుక్కుమన్నా, పైకి సాదరంగా ఆహ్వానించింది.

"ఇప్పుడేనా రావడం ప్రయాణపడు దిగారా."

"అవునమ్మా ఇనిసించడం లేదూ కాపిని మంచినీళ్లందుకే" నూరమ్మగారు తతిరాన్ని సోఫాలో చేరవేస్తూనే పురమాలుంచింది.

ఆవిడ మాటల ధోరణి కొత్తేంకాదు జానకికి. తన పెళ్లిలో కొంతవరకు అనుభవమే.

నాగవల్లి తంతు ముగిశాకా తనని గుచ్చి గుచ్చి చూస్తూ "ఏమైనా పెళ్లి కూతురు మన భానుకంటె వో రాయ తక్కువేనమ్మాయ్. ఎప్పుడూ దొరకనట్టు ఈ పిల్లను చేశారేం" అని ముఖంమీద కొట్టినట్టంటే కొత్త పెళ్లికూతురు జానకి మనసు చివుక్కుమంది. ఏదో పెద్దావిడ అంటే అన్నదిలే అని సరి పెట్టుకోలేకపోయింది. అదేమిటో కొందరి మనస్తత్వాలే అంత. బొత్తిగా సంస్కార మనేది లేకుండా ప్రవర్తిస్తారు అదేం పెద్దరికమో.

జానకి లోపలికెళ్లి గ్లాసులో సరిపోవని చిన్న కూజాలో మంచినీళ్లు తీసుకు వచ్చి అందరికీ ఇచ్చింది.

మాజాలో సగం నీళ్లు నూరమ్మగారే త్రాగి "వో చుక్క కాఫీ ఇయ్యి, జానకీ పొద్దున్నిలీ ప్రయాణం చేసి వచ్చామా, ప్రాణం పోతున్నట్టే ఉంది."

జానకి నాలిక్కరుచుకుని "అదే. స్టౌ మీద నీళ్లుపెట్టే వచ్చాను అత్తయ్య గారూ. ఒక్క నిమిషం" అంటూ లోపలికొచ్చింది.

"అయ్యో పాలు కూడా లేవే. పంచదార నిండుకుంది గామాసు. కాఫీ పొడి సరిపోతుందో లేదో నెలాఖరు రోజులు" అన్న ఆలోచనలతో తల తిరిగిపోయింది జానకికి. అలాంటి అపత్సమయంలో పక్కింటి పార్వతే గతి అనుకుని పరిగెత్తింది.

అందరికీ వరసగా స్నానాలకి వేన్నీళ్లు తోడివ్వడం "పడినా దుస్వెనెక్కడ, పొడరు ఉందా, తలనూనె సీసా ఒకసారి అందుకుంటావా" విశాలాక్షి యక్ష ప్రశ్నలకి సమాధానాలు చెప్పేసరికే తల ప్రాణం తోకకొచ్చింది.

"అన్నట్టు నాకు ఉప్పు కారంపడదే కోడలుపిల్లా. డాక్టరు మేకోపన్నాడు. జ్ఞాపకం పెట్టుకుని వేరుగా తియ్యి" నూరమ్మగారు ఆర్డరు జారీ చేసింది.

"వంటాడికి పాలు వెచ్చబెట్టండి అక్కయ్యా. ఆ చేతోనే వేన్నీళ్ల ఫ్లాస్కులో పోసి ఉంచండి. మీ సురిది గారికి అరగంటకోసారి కాఫీ అంపాటు. మరిచిపోకండే" పిల్లాణ్ణి చంకనెత్తుకుని వెడుతూ చెప్పింది రాజ్యం.

"కాఫీ స్ట్రాంగుగా ఉండాలి వదినో లేకపోతే నాకు సయించదు" సుందరం వీధిగదిలోంచేకేకలుపెట్టాడు. ఇన్నిటిమధ్యా వాకిలితో గొంతులోతుకు కూరుకుపోయింది జానకి. ఎలాగో ఆ పూటకి కాఫీలు వంటా కానిచ్చింది. పళ్లంతా పూసమై పోయి పట్లనిపించింది.

మధ్యాహ్నం లంచ్ టైంలో ఇంటికి వచ్చాడు భానుమూర్తి. పెత్తల్లినీ అవిడ కుటుంబాన్నీ చూసి చాలా సంతోషించాడు.

"ఏదో దగ్గరికి వచ్చాం కనక మీరు మా గడపతొక్కే అదృష్టం కలిగింది. కులాసాగా ఉన్నానా పెద్దమ్మా" అని పలకరించాడు.

భానుమూర్తికి బెంగుళూరునుంచి తిరుపతికి ట్రాన్స్ఫరై వచ్చి మూడేళ్లయింది. బంధువుల ఆత్మీయతా అభిమానానికి ఒకరకంగా ముఖం వాచినట్టు ఉండడం వల్ల అతనికి పిల్ల రాక ఎంతో ఆనందాన్నిచ్చింది.

"పిచ్చి నాగన్నా మనవాళ్లంటే నీకెంత ఆపేక్షో నాకు తెలియదూ. విశాలాక్షి కూతురికి అన్నప్రాశనా సుందరం కొడుక్కి పుట్టు వెంట్రుకల మొక్కూ అన్నీ కలసి వస్తాయని బయలుదేరాం. ఎలాగూ నువ్విక్కడే ఉన్నావుకదా నాలుగురోజు లుండి పోవన్నిని."

"అదేమిటి పెద్దమ్మా నాలుగురోజులా కనీసం పదిరోజులైనా ఉండాల్సిందే" అన్నాడు భానుమూర్తి.

జానకి గుండెలు గుబగుబ లాడాయి. పిల్లంతా పదిరోజులు ఇక్కడ ఉండేట్టయితే ఈలోగా తన పని హారీమనడం ఖాయం.

భోజనాలయ్యాక శుక్రాయానం తీర్చుకుంటూ అంది నూరమ్మగారు:

"మన నరసింహం వాళ్లూ కూడా వస్తున్నారురా భానూ. అసలు మాతోటే వచ్చేవారు గానీ మూడోవాడి పరీక్షలని ఆగిపోయారు..." నరసింహం అవిడ పెద్దకొడుకు.

ఆయనకి తిరుపతి ట్రాన్స్ఫరై రావడమే ముప్పుతెచ్చినట్టుంది. రైవ సాన్నిధ్యంలో ఉండవచ్చునని తను సొంగిపోయింది. కానీ...ఛ అలా అనుకోకూడదు. వాళ్లు కూడా చేవుడి దర్శనానికే వచ్చారు. ఊరికే తన ఇంటి మీదికి వచ్చి పడిపోలేదు. శ్రీనివాసుడ్ని తలచుకుని జానకి లెంపలేసుకుంది.

ఇక మధ్యాహ్నం భానుమూర్తి వాళ్లకా కాసేపు గడం వాళ్లన్నా గానీ తిరిగి పనిలో జారుపడిపోయింది జానక్కి. ఒక్క నంటెల్లు విసుగో మగతా గడుపే భాగం చేసు ప్రయాణపు బడలికతో ఉన్న చుట్టాలు ఇప్పుడా అప్రమత్తం పోయిగా నిద్రపోయినట్టు. చేసేది లేక వంటింట్లోనే చాటు చేసుకుని నిద్రలోకి జారుకుంది.

గంట దాటుకుండానే పిల్లల అల్లరికి కేకలకి మెలకువ వచ్చేసింది. కంగారుగా ఒక్క ఉదుటున లేచింది. పిల్లల మాట లతోబాటు ఏవో వింతధ్వనులూ నిర్జీవాల ఘోషా వినిపించడమే అందుకు కారణం.

జానకి వేగంగా హాల్లోకి వచ్చేసరికి అయిదేళ్ల కుర్రాడు కేబిల్ ఫోన్‌ను విప్పదీసి తన ప్రజ్ఞాపాటవాల్ని ప్రదర్శిస్తున్నాడు. ఇంకో నాలుగేళ్ల పిల్ల తన బలాన్నంతా ప్రయోగించి రేడియోను బరబరా తిప్పేస్తోంది. అది కుయ్యో మొర్రోమంటున్నా ఆ పిల్ల తన పట్టు విడవడం లేదు. ఇద్దరు పిల్లలు అల్మారులోని టైంపీసును, కెమెరాను పంచుకుని వాటి అంతం చూస్తున్నారు. రెండేళ్ల పిల్ల తన తక్కువేమీ లేదన్నట్టు యథాశక్తిగా పేపర్లూ పుస్తకాలూ చింపి పోగులు పెడుతోంది.

అంతకుముందు వాళ్లు ఒనర్చిన సాహసకృత్యాలకు పైరు వూడొచ్చిన ఈకీ పైర్లూ, బ్లేడుతో కత్తిరించిన సోఫా కవరూ, నాలుగు ముక్కలైన ఫ్లవరు వాజా నిదర్శనంగా పడి ఉన్నాయి.

నూరమ్మగారు అప్పుడేనిద్రలేచినట్టుంది. మనవళ్ల వీరోచిత విన్యాసాలను చిరునవ్వుతో పరికిస్తోంది.

బొమ్మలా నిలబడిపోయింది జానకి. "మా పిల్లలకు చురుకుపాలు ఎక్కువే వమ్మా జానకీ. మా చిన్నాడు చూడు మామ్మా వాళ్ల ఫాన్సు ఇంకా స్పీడ్‌గా తిరిగేట్టు చేస్తాడు అంటూ మొదలెట్టాడు. ఈచుర్య వాడు మెకానిజం దెబ్బకొంటున్నాడులే" అంది మురిపెంగా.

అప్పటికి కొంచెం ఈ లోకంలో పడగలిగిన జానకికి ఎదుటి దృశ్యం మళ్లీ ఆకళింపు కాగానే పళ్లంతా చురుకు పట్టాయి.

గుబగబా పుస్తకాలు చింపుతూన్న పిల్ల దగ్గర కెళ్లింది. అంచులో భానుమూర్తి ఆఫీసు కాగితాలేవన్నా ఉన్నాయేమోనన్న ఆదుర్దాలో.

"ఇలా ఇచ్చెయమ్మా" ముద్దుగా ఆడగబుద్ధి కాకపోయినా గొంతులో ఎక్కడ లేని లాలనా తెచ్చిపెట్టుకుంది.

ఆ పిల్ల జానకి ముఖంచూసి కొంచెం భయపడి కాగితాలు ఇచ్చేసింది. వెంటనే ఎవరో కొట్టినట్టు ఏడుపు మొదలెట్టింది.

"ఆయ్యో, ఎవరేమన్నారే" నిద్రలోనే కూతురికేక మాతృ హృదయానికి వినిపించిందేమో పరుగెత్తుకుంటూ వచ్చింది విశాలాక్షి.

"పిల్ల పుస్తకాలేవో చింపితేనే మీ వదిన అదిస్తాయించింది విశాలు. చిన్నపిల్ల దానికేమన్నా తెలుసా. పాడా" నూరమ్మగారు రాగం తీసింది.

విశాలాక్షి అరోమురిగా జానకి వంక చూసింది.

"తప్పకుండా. అసలు ఇంకోవారమన్నా ఉండకుండా వెళ్లిపోతున్నారని బాధగా ఉంది నాకు" అంది నవ్వుతూ జానకి.

వాళ్ల రిక్షాలు ఆటు మలుపు తిరగ్గానే ఇటు మంచంమీద వాలిపోయింది.

"జానకీ. ఆలారం గడియారం కనిపించదేం. కెమెరా ఎక్కడ పెట్టావు. ఇదేమిటి బ్యాటరీ లైటులో సెల్స్ ఏమయ్యాయి. బల్బుకూడా పోయిందే."

ఆశ్చర్యంగా అంటున్న భానుమూర్తి మాటలకి మగతలోనుండే సమాధానమిచ్చింది.

"మీ పెత్తల్లిగారి మనవలికి అవన్నీ ఆటవస్తువులుగా ఉపయోగించాయి లెండి. మీ మటుకు మీరు ఆఫీసుకు వెళ్లాకా ఇక ఇల్లంతా రణరంగమే. నేనేమన్నా అంటే మీ పెద్దమ్మగారు వూరుకుంటారా ఏం."

పిల్లలు పాడుచేసిన వస్తువుల్ని ఒక్కొక్కటీ చూస్తున్న భానుమూర్తికి మతిపోయింది. అవన్నీ సర్దిపెట్టి భార్య దగ్గరికి వచ్చాడు.

"వాటి సంగతలా ఉంచు. నువ్వేమిటి అలా అయిపోయావు. వాళ్లు ఉన్నన్నాళ్లూ నీకు చాకిరితోనే సరిపోయినట్టుంది కదూ" అన్నాడు అప్పుడే గుర్తుకువచ్చి.

"అమ్మాయ్యా నేనంటూ ఒక మనిషినని గుర్తించారన్నమాట. ఇప్పుడు కాదు కదా, ఇంకో నెల్లాళ్లకయినా మామూలుగా అవగలనేమో తెలియదు" అంది జానకి విస్తారంగా.

భానుమూర్తి కొంచెం భయపడి వెంటనే డాక్టరును పిలుచు కొచ్చాడు.

* * *

దాదాపు నెల్లాళ్లూ పోయాకా జ్వరం నుండి ఆ రోజే పత్యం తీసుకుని పక్కింటి పార్వతితో నెల్లాగా మాట్లాడగలుగుతోంది జానకి.

"మొత్తానికి చుట్టాలతో మీ ఇల్లు భలే కళకళలాడిపోయింది జానకీ" అంది కొంచెం వేళాకోళంగా పార్వతి.

"ఏం చుట్టాలో గానీ. వేను మంచాన పడేసరికి పాపం ఇన్నాళ్లూ ఆతుపే చెయ్యి కాల్చుకోవాల్సి వచ్చింది. పోయిన సామాను బాగు చేయించేసరికే వాళ్లు వందలు దాటింది. అదిగాక ఇంటి ఇన్సూరెన్సుకి వాళ్ల మర్యాదలకి ఇంకో వెయ్యి అంటున్నారు. ఇక నా వైద్యానికి అయ్యింది కూడా కలుపుకుంటే ఈ నెల చెయ్యి రూపాయల మొత్తము బడ్జెటు..." మాట పూర్తి చెయ్యబోతూన్న జానక్కి వీధిలోంచి బాబిగాడు,

"అమ్మా, మళ్లీ చుట్టాలొచ్చారే" అంటూ కేక పెట్టేసరికి.....అక్కడే స్పృహ తప్పింది.

-రజని



జ్యోతిర్ఫలాలు

(18-12-77 నుండి 24-12-77 వరకు)

-:గ్రహగతి:-

మిథునంలో : గురువు వక్రి, కర్కాటకంలో : కుజుడు వక్రి, సింహంలో : శని వక్రి, కన్యలో : రాహువు, వృశ్చికంలో : 22 రాత్రి వరకు శుక్రుడు, ధనుస్సులో : బుధుడు వక్రి — రవి — 22 రాత్రి నుంచి శుక్రుడు, మీనంలో : కేతువు, మీన—మేష—వృషభాలలో చంద్రుడు ఉంటారు.

మేషం : వారం రంభంలో వ్యయ, ప్రయాసలుగల కార్యాలు, ప్రయాణాలు, వృత్తిలో శ్రమ. వారం మధ్యలో పట్టుదల చూసి పనులు నెరవేరుస్తారు. వృత్తిలో ప్రోత్సాహం. వారం చివరి భాగంలో కుటుంబ సమస్యలు, క్షేత్ర సంబంధ మనుచిన అనారోగ్య బాధలు, బంధు మిత్రుల సమస్యలు.

వృషభం : వారం ప్రారంభంలోను, చివరి భాగంలోను ఆటంకాలు — నిరాశా నిస్పృహలు ఉన్నా తలచిన పనులు కొన్నయినా పూర్తవుతాయి. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరం. వారం మధ్యలో ప్రయాణాలు, ప్రయోజనకరమైనవి, ఆరోగ్యలోపం.

మిథునం : వారంలో మధ్యభాగంవరకు కార్యక్రమాలు — వ్యవహారాలు విజయవంతం. వృత్తి వ్యాపారాలు లాభిస్తాయి. మంచి వార్తలు. వారం చివర ప్రయాణాలు, వ్యయ ప్రయాసలుగల కార్యాలు ప్రయత్న—కుటుంబ సమస్యలు.

కర్కాటకం : ఆలోచనలు వారం రంభంలో కలసివస్తాయి. ఏ పని తలపెట్టినా అనుకూలం. వారం మధ్యనుండి చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం. అధికారుల ఆగ్రహం, సంఘ కార్యాలలో శ్రద్ధ—దానిపట్ల గౌరవం.

సింహం : వారారంభంలో అన్ని రంగాలలో చికాకులు. ప్రయాణాలు, వారం మధ్య నుండి అధిక వ్యయం ఫలితా తలచిన పనులు నిదానంగా అనుకూలిస్తాయి. వృత్తి వ్యవహారాలలో నెమ్మదితనం కొంత ప్రోత్సాహం, విద్యా వైజ్ఞానిక రంగాలలో ఆసక్తి.

కన్య : వారం మధ్యభాగం దాటేవరకు, విశ్రాంతి మంచిది. ప్రత్యేక గల వ్యవహారాలు, ఆకాలంలో ఆహార విహారాలవల్ల ఆరోగ్యభంగం, అధిక వ్యయం, వృత్తిలో శ్రమ. వారం చివరి భాగంలో చేసిన ప్రయత్నాలు నిదానంగా అనుకూలిస్తాయి. వృత్తి లో పోటీవున్నా సాధారణ స్థితి కొనసాగుతుంది. మంచి వ్యవహారాలు జరిగే అవకాశం వారాలు అధికం.

తుల : ఆలోచనాన్నా మంచిగా మసలు నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం. సంఘ కార్యాలలో శ్రద్ధ, పట్టు, పలుకుబడి, గౌరవం. ముఖ్య వ్యవహారాలు వారం పూర్వార్థంలోనే ముగించండి. ఆ తరువాత అన్ని రంగాలలో వ్యయ ప్రయాసలు. ప్రయాణ మూలం—అలాగే భయం.

వృశ్చికం : వారారంభంలో పలుబడులు లభించేవి. కార్యక్రమాల విజయం. పట్టు ఉత్సాహం. వారం మధ్యనుండి ముఖ్య వ్యవహారాలను తలపెడితే కొంత ప్రయోజనం. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరం. వారం చివర కుటుంబ సమస్యలు, నిరుత్సాహ వాతావరణం.

ధనుస్సు : వారం మొత్తంమీద చాలభాగం బంధు మిత్రుల సమస్యలు, కుటుంబ సమస్యలు, స్థిరాస్తి వ్యవహారాలు, కార్యక్రమాలకు ఆటంకాలు, చికాకులు. స్త్రీవాదనలు. వృత్తి ఉద్యోగాలలో బరువు బాధ్యతలున్నా వారాంతంలో కొంత ప్రోత్సాహం. తలచిన పనులు కొన్నయినా నెరవేరుతాయి.

మకరం : వారం ప్రారంభంలో సహచరులతో అభిప్రాయ భేదాలు, కుటుంబ సమస్యలు, కార్యాలకు ఆటంకాలు. వారం మధ్య నుండి తాంతులకై తాపత్రయం. వారం చివరి భాగంలో అన్ని వ్యవహారాలలో నిరుత్సాహం వున్నా వృత్తిలో శ్రమానంతర ఫలితం.

కుంభం : వారం రంభంలోను—వారాంతంలోను బంధు మిత్రుల సమస్యలు, సహచరులతో విభేదాలు — వాగ్వాదాలు, కుటుంబ ఆర్థిక — ఆరోగ్యాది సమస్యలు, వృత్తిలో ఆటంకాలు పరిష్కారాలు. వారం మధ్యలో ఏ కార్యమైనా జయపరాజయాలు అనుకూలం. వృత్తి ఉద్యోగ రంగాలలో ప్రోత్సాహం.

మీనం : పని చురుకుని ఫలితాలనివ్వని కార్యక్రమాలలో నిరుత్సాహం. కలసిరాని ఆలోచనలు వద్దు. వాక్పులో దృష్టి దేస్తే క్రమంగా వారం మధ్యనుండి కార్యక్రమాలు కలసి వస్తాయి. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి. సంఘ కార్యాలలో శ్రద్ధ. గౌరవం పెరుగుతాయి. అధికారుల ఆదరణ—బంధు మిత్ర సహకారం.

—తాయ్యేటి భానుమూర్తి

పిల్లల్లాగానే మీ పైర్లు కూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. నత్రజని, భాస్వరం, పొటాష్‌లను తగిన మోతాదులో పంటలకు వేస్తే మంచి దిగుబడులు లభిస్తాయి. అందుకు విజయ్ కాంప్లెక్స్, విజయ్ యూరియాలను ఎన్నుకోండి.

ఆంధ్రప్రదేశ్‌లోని తేలిక భూముల్లో పండించే వరి పంటకు నత్రజని, భాస్వరం, పోటాష్‌లను సరియైన పాళ్ళలో కలిపిన ఎరువు ఎంతైనా అవసరం. వరికి అవసరమైన విధంగా తయారు చేసిన విజయ్ 17-17-17 వాడి ఎక్కువ లాభాలు పొందండి.

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులు ఆసియాలో పెద్దది, ఆధునాతనమైన వాటిలో ఒకటైన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో తయారవుతున్నాయి.

విజయ్ ఎరువులగురించి పూర్తి వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ
హైదరాబాదు - 500 028

VIJAY MADRAS FERTILIZERS